తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (బాలురు)

మణుగూరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ

( అనుసంధాన కాకతీయ విశ్వవిద్యాలయం-వరంగల్ )

విద్యా సంవత్సరం 2019-2020

ప్రాజెక్ట్ అధ్యయన

తిక్కన సోమయాజులు

కోర్స్ సమన్వయకర్త: బి. రాంచంద్రం

తెలుగు అధ్యాపకులు

తెలుగు శాఖ

# తిక్కన సోమయాజి

తల్లిదండ్రులు :- అన్నమ్మ, కొమ్మన దండనాథుడు.
ఇంటి పేరు :- కొట్టరువు
తాత :- మంత్రి భాస్కరుడు. బిరుదు : సారకవితా-భిరాముడు (మంత్రి భాస్కరుడు)
సోదరుడు :- సిద్ధ తిక్కన
ఆస్థానం :- మనుమసిద్ధి (చోడవల్లి వంశం)
శిష్యులు :- కేతన, మారన, మంచన
రచనలు :- నిర్వచనోత్తర రామాయణం, భారతం.
విజయసేనము — ప్రబంధం
కృష్ణ శతకం
కవి వాగ్బంధనం } అలభ్యాలు
బిరుదులు :- కవిబ్రహ్మ, ఉభయకవి మిత్రుడు.
మనుమసిద్ధి రాజ్యస్థాపనాచార్య.
శైలి :- నాటకీయత
మతం :- మొదట శైవం. అనంతరం హరిహరాద్వైతం.

## రచనా విశేషాలు

=> నిర్వచనోత్తర రామాయణం - ఇది తిక్కన తొలి రచన
=> మూలం రామాయణం ఉత్తరకాండ (వాల్మీకి)

=> అంగిరసం - వీరం, నాయకుడు - రాముడు.
=> ఈ గ్రంథ కథ అరణ్య వాసానంతర శ్రీరాము పట్టాభిషేకంతో ప్రారంభం.

⇒ ప్రధాన ఘట్టాలు.

1. సీత వివాహ ఘట్టం, రావణాసుర వధ
2. రంభారావణ సంవాదం.
4. అగ్నిప్రవేశ ఘట్టము నిర్వహణ.
5. సీతా పరిత్యాగం.

⇒ ఈ రచనలో తిక్కన అద్భుతమైన వర్ణనలు చేశాడు.

⇒ ఈ కావ్యం "శ్రీరామాస్త్రం మనుమ ప్రకటోద్భవ భుజా సంభూతే..." అనే శార్దూల వృత్తంలో ప్రారంభమవుతుంది.

⇒ తెలుగులో మొదటి అన్యదేశీయ పదం (ఆంగ్లభాష) 'లాంతరు'ను తిక్కన వాడెను.

## భారతం — రచనా విశేషాలు :-

⇒ అవతారికలో స్వప్న వృత్తాంతాన్ని తెల్పిన మొదటికవి తిక్కన.

⇒ భారత అవతారిక ద్వారా హరిహరనాథ తత్త్వం, తిక్కన వినయం వ్యక్తమగును.

⇒ ఈ రచన ద్వారా తిక్కన "విష్ణురూపాయ నమశ్శివాయ" అనే హరిహరాద్వైతాన్ని ప్రతిపాదించి శైవ, వైష్ణవ విభేదాలను రూపుమాపిన సంస్కర్తగా నిలిచినారు.

⇒ భారతంలో అంగిరసం - శాంతం

⇒ నాయకుడు - అర్జునుడు.

## తిక్కన భారతంలో విశిష్ట పర్వాలు:

=> నిర్వచనంగా వ్రాసిన పర్వం — మౌసల పర్వం

=> విశేష వ్యాఖ్యలు వాడిన పర్వం — స్త్రీ పర్వం

=> భగవద్గీత గల పర్వం — భీష్మ.

=> కాల స్వభావాలతో వ్రాసిన పర్వం — మౌసల పర్వం

=> విజ్ఞానోపదేశం, ఆధ్యాత్మికాంశాలు గల పర్వాలు — శాంతి, అనుశాసనిక పర్వాలు.

=> "నానా రసాభ్యుదయోల్లాసి" గా పేరొందిన పర్వం — విరాట పర్వం.

### ప్రఖ్యాత పద్యాలు:-

=> కీచకవధలోని విశిష్టంగా తీర్చిదిద్దినాడు.

=> సింగం బాకటితో గుహాంతరమునన్ చేడ్పాటు...!

=> తలం దేలనయట్టి యుత్తగజ కేళి సుందరోల్లాస...

కృష్ణ పర్వం.

=> భారత అర్థాలను సులభంగా తెలుగులో వ్రాసాడు తిక్కన.

=> భారతాన్ని నాటకీయంగా రచించాడు. గుండా ధర రచి

# నన్నయ

* అలిగిన నలుగక , మెగ్గులు
పలికిన మఱి వినని యట్లు ప్రతివచనంబుల్
పలుకక బన్నవుల వడీ మెడఁ
దలఁపక , యున్నతఁడు చూవె! ధర్మజ్ఞుఁ డిలన్

* పలుములు శపథంబులు , నం
జలియును , నభివాదము యును , సామప్రియ
భాషలు , మిథ్యా వినయంబులుఁ
గలయవి దుష్ట స్వభావ కాపురుషులకున్

* ధనమును , విద్యయు , వంశం
బులను , దుర్మతులను మదంబు లొనరించును
సజ్జనులైన వారికడఁకువ
మును , వినయము , వినియుతెచ్చు నుర్వీనాథా!

* పాపముల కెల్ల నెక్కుడు పాతకములు
మన్మో క్రోధ, లోభంబులు సుప్రభాతం!
వాని రెంటి జయించిన వాడు గాని
మెందు బరము ధార్మికుఁడని మన్నఁబడఁడు

* చదువు చదవ బతుకు చక్కబడును కదా
విద్యలేనివాడు వింత పశువు
విలువలేని విద్య విషతుల్యమే కదా!
మంచిమాటలెపుడు మరువ వద్దు

* గుడ్లగూబ పెద్ద గుడ్లున్నదైనను
సుంతయైన వెలుగు జూడలేదు
విద్యలున్న నేమి? విజ్ఞత లేకున్న
వాస్తవమ్ము నార్లవారి మాట

* ఒరులేయవి యొనరించిన
నరవర! యప్రియము తన మనంబున కగుఁ దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

* తనువున విఱిగిన యలుఁగుల
ననువునఁ బుచ్చంగవచ్చు నతి నిష్ఠురతన్
మనమున నాటిన మాటలు
విను మెన్ని యుపాయములను వెడలునె

* తనవారు లేనిచోటను
జన వించుక లేని చోట జగడము చోటన్
అనుమానమ్మైన న్నిలువఁ దగదు మాతో మహా!

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (బాలురు)

మణుగూరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ

( అనుసంధాన కాకతీయ విశ్వవిద్యాలయం-వరంగల్ )

విద్యా సంవత్సరం 2019-2020

ప్రాజెక్ట్ అధ్యయన

ఎఱ్ఱన పరిచయం

కోర్స్ సమన్వయకర్త: యం. మనీషా

తెలుగు అధ్యాపకులు

తెలుగు శాఖ

# ఎఱ్ఱన

కాలం :- క్రీ.శ. 1280–1360 (14 శ॥)

తల్లిదండ్రులు :- పోతాంబ, సూరనార్యుడు.

ఇంటి పేరు :- చదలవాడ

తాత :- ఎఱ్ఱపోతసూరి

గురువు :- శంకరస్వామి

ప్రాంతం :- నెల్లూరు జిల్లా గుడ్లూరు గ్రామం.

ఆస్థానం :- ప్రోలయ వేమారెడ్డి

కవితా విశేషం :- సూక్తి వైచిత్రి

శైలి :- వర్ణనాత్మక శైలి

బిరుదులు :- ప్రబంధ పరమేశ్వరుడు, శంభుదాసుడు.

**రచనలు : అంకితాలు.**

1. రామాయణం — మొదటి రచన — ప్రోలయ వేమునికి
2. హరివంశం — రెండవ — ప్రోలయ వేమునికి.
3. అరణ్య పర్వశేషం — 3 వ రచన — రాజరాజనరేంద్రునికి
4. నృసింహపురాణం — చివరి — అహోబిల నృసింహునికి.

**రచనా విశేషాలు :-**

→ ఎఱ్ఱన అలభ్య రచన — రామాయణం.

→ 100 పర్వాల సంస్కృత భారతంలో చివరి రెండు పర్వాలు విష్ణు పర్వము, భవిష్యత్ పర్వము.

=> ఇరాన్ షాహనామాన్ని ప్రబంధం, పురాణం, మహేతిహాసం అని పేర్కొన్నారు.

=> ఆధునిక అరబ్బీ పద్యగేయాల రూపాంతరీకరణకు ఏ ఉద్యమం చెప్పుకోవాలి — నజీం హంజ్రందాం.

=> నవ్య అరబ్బీ పద్యం ఏ అర్థాలను ప్రతిబింబిస్తుంది? — శరదృతు వర్ణన.

=> ఆధునిక భావతరంగ పద్యం — సమరదరుణాంశ — రంగరూప బాంధవ్యాలు.

అరబ్బీ పద్యశైలులలో ముఖ్య ఘట్టాలు:-

1. సాంప్రదాయాభ్యాసం
2. మధ్యయుగపు స్వర్ణ యుగంలో
3. నవజనన వ్యక్తాంతం
4. నవ్యకావ్యాభివ్యక్తీకరణం.

=> ఆధునిక అరబ్బీ పద్యారంభంలో ఏ దేశాన్ని ప్రోత్సహించాడు — బాగ్దాదీ

=> సమకాలీన అరబ్బీ కవిత్వం ఏయే దేశాల్లో ఏ దేశాన్ని ప్రోత్సహించాడు — ట్రిపోలీ.

=> లేఖన శైలి పద్యారంభంలో ఏ దేశాన్ని ప్రోత్సహించాడు — సాంఘికవాదుడు.

=> ఆధునిక అరబ్బీ పద్యశైలిలో ఎక్కువగా వాడిన ఛందస్సు — ముతకారిబ్.

## నృసింహ పురాణం :-

→ దీనికి మరొక పేరు - లక్ష్మీ నృసింహవిలాసం

→ తెలుగులో తొలి స్థల మహాత్మ్య గ్రంథం - నృసింహపురాణం.

→ మూలం - బ్రహ్మాండ పురాణం.

→ "ప్రతిభలో నాకన్న పద్యనిపుణులు చెప్పి కవులకు చెవుల పండువులుగాక" అని పేర్కొన్నది.
- బదలయారు ముక్కిని.

→ "సకల భువన కల్పనా విశారదుడవు, నాథ సమర్థుడవు స్తుతి సేయంగ ఎవరికి" అని ఎఱ్ఱనను అన్నది - "ప్రోలయ వేమారెడ్డి"

→ సహజ, ఆకాశాలలో ఎఱ్ఱనను కవి కాలేరనుము అని చాటును మెచ్చుకొనదలు వాటినది - గ్రంథము.

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (బాలురు)

మణుగూరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ

( అనుసంధాన కాకతీయ విశ్వవిద్యాలయం-వరంగల్ )

విద్యా సంవత్సరం 2020

ప్రాజెక్ట్ అధ్యయన

# శ్రీకృష్ణదేవరాయుల స్వర్ణ యుగం

కోర్స్ సమన్వయకర్త: యం. మనీషా

తెలుగు అధ్యాపకులు

తెలుగు శాఖ

# శ్రీ కృష్ణదేవరాయలు

⇒ ఈయన 16వ శతాబ్దానికి చెందిన రాజకవి.

జననం :- 1474 మరణం - 1530

వంశం :- తుళువ

తల్లిదండ్రులు :- నాగమాంబ, తుళువ నరసనాయకుడు.

మంత్రి :- తిమ్మరుసు.

భార్యలు :- తిరుమల దేవి, చిన్నాదేవి.

కట్టడాలు :- హజార రామాలయం, విఠలస్వామి ఆలయం.

## బిరుదులు :-

1. సాహితీ సమరాంగణ సార్వభౌముడు.
2. మూరురాయర గండ
3. కవితా ప్రావీణ్య ఫణీశ
4. కర్ణాటక సామ్రాజ్యాధిపతి.
5. యవనరాజ్య స్థాపనాచార్యుడు.

## రచనలు :-

⇒ సకల కథాసార సంగ్రహం, మదాలస చరిత్ర

⇒ సత్యా వధూ ప్రీణనం, రసమంజరి.

⇒ జాంబవతీ పరిణయం (సంస్కృతం)

* శ్రీ కృష్ణదేవరాయలు యుగానికి ప్రబంధ యుగం అని పేరు, సభాభవనం పేరు "భువన విజయం"

ఆముక్తమాల్యద :-

→ శ్రీకృష్ణదేవరాయల సాహిత్య కీర్తికి గుర్తుగా ప్రాచుర్యమైన గ్రంథరాజం ఆముక్త మాల్యద.

⇒ ఆముక్త మాల్యద గ్రంథం సంస్కృత సమాసాలతో కూడిన ప్రౌఢ ప్రబంధం.

→ సాహిత్య ప్రబంధాలలో తెలుగులో వెలసిన ఒకే ప్రబంధము - ఆముక్త మాల్యద

→ ఆముక్త మాల్యద, ఆశ్వాసములు గలది, ఇది తిరుమల శ్రీవేంకటేశ్వరునికి అంకితం.

⇒ ధరించి విడిచిన పూలమాలను శ్రీరంగనాథునది — (గోదాదేవి).

→ ఆముక్త మాల్యదలోని అంగిరసము - శృంగారం.

⇒ శ్రీకృష్ణదేవరాయల శైలి — వర్ణనాత్మకశైలి.

⇒ శైవుడైన పాండ్యుని వైష్ణవునిగా మార్చింది - యామునాచార్యుల చరిత్ర.

⇒ 'బ్రహ్మ రాక్షసుని కథ' ఎందులో కలదు (ఆముక్తమాల్యద) వేశ్యాలంపటకుల వర్ణన ఎందులో కలదు - ఆముక్త మాల్యద.

⇒ గోదాదేవి పూర్వజన్మ పేరు — భూదేవి.

ఆముక్తమాల్యదలోని అంగిరసం — శృంగారం.

⇒ మాలదాసరి కథలో వివరించబడిన రసం — దానవీరం.

ఆముక్తమాల్యద - వ్యాఖ్యానాలు.

1. సంజీవని — వేదం వేంకటరాయశాస్త్రి
2. రుచి — చదలవాడ సీతారామశాస్త్రి.

=> ఆముక్తమాల్యదకు తొలి వ్యాఖ్యానం — 'చంద్రిక అనంతయ్య' సుదంతాంకిత వెంకటాచార్యులు

→ వజ్రాలంకారం వంటి అల్లికల కథలతో వర్ణించిన ప్రబంధం — ఆముక్తమాల్యద.

=> బండారు లక్ష్మీనారాయణ కవి సంస్కృతంలో "సంగీత సూర్యోదయం" రాసి శ్రీకృష్ణదేవరాయలుకు అంకితం ఇచ్చాడు.

=> అచ్యుత రాయలు "వేంకట విలాసము" అను మంటపమును నిర్మించాడు.

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (బాలురు)

మణుగూరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ

( అనుసంధాన కాకతీయ విశ్వవిద్యాలయం-వరంగల్ )

విద్యా సంవత్సరం 2022

ప్రాజెక్ట్ అధ్యయన 01

# అష్టదిగ్గజాలు

కోర్స్ సమన్వయకర్త: యం. మనీషా

తెలుగు అధ్యాపకులు

తెలుగు శాఖ

# అష్టదిగ్గజాలు

## 1. అష్టదిగ్గజ నిర్ణయము :-

→ భువన (విజయం) ప్రాంగణమున భరించుననే - అష్టదిగ్గజాలు, సాహిత్య గోష్ఠిలో అష్టదిగ్గజములు ఉండుట - వైష్ణవ సంప్రదాయం.

→ రాయల కంటే ముందు అష్టదిగ్గజ కవులు కలిగిన రాజు ఎవరు? - ముమ్మడి మహారాయుని

1370 - 1443.

→ రాయల (ప్రోత్సాహంతో) వారిలో రామరాజభూషణునకు అభిమానిక (ప్రసన్నత) - ఈశ్వర దీక్షితులు.

→ ఆంధ్ర కవి తరంగిణి కర్త - చాగంటి శేషయ్య

## 2. అల్లసాని పెద్దన - 1470 - 1540

తండ్రి :- చొక్కనా మాత్యుడు

బిరుదు :- ఆంధ్రకవితా పితామహుడు.

గురువు :- శఠకోపయతి.

రచనలు :-

1. మనుచరిత్ర - 6 ఆశ్వాసాలు (శృంగార ప్రబంధం)
2. హరికథా సారము - శఠకోపయతికి అంకితం.

→ ప్రబంధ రచన యనెడి నవీన కవితకు సూత్రధారుడు పెద్దనయే.

→ మను - చరిత్రయందు గాంభీర్యము ప్రధాన రసము.

## 3. నంది తిమ్మన

→ కాలం = 16వ శతాబ్దం, తల్లిదండ్రులు, తిమ్మాంబ, సింగయామాత్యుడు.

→ గురువు - అఘోర శివగురువు.

→ కృష్ణరాయల భార్య తిరుమల దేవి తరుపున అరణపు కవిగా వచ్చినవాడు.

* పారిజాతాపహరణం.

→ దీని శ్రీకృష్ణదేవరాయలకు అంకితం ఇచ్చాడు.

→ గ్రంథంలో పుణ్యకవ్రత వర్ణన కలదు, సత్యభామను 'అరాళకుంతలలారా' అని సంబోధించినవాడు - తిమ్మన.

## 4. ధూర్జటి

→ కాలం - 16వ శతాబ్దం, సింగమ్మ, నారాయణాచార్యులు.

→ కుమారుడు - లింగరాజు కవి, మనుమడు వెంకటరాయుడు.

→ 'స్తుతిమతి" అనునది - ధూర్జటి ఖ్యాతికి సూచకం.

→ ధూర్జటి మొదటి రచన - శ్రీకాళహస్తీశ్వర మహాత్మ్యం.

→ తిన్నడు అనగా (తిన్న/దనం కలవాడు) తిన్నడు.

→ శివునికి కన్ను పెట్టినది, తిన్నడు పూర్వజన్మలో - అర్జునుడు.

5. మాదయగారి మల్లన

→ కాలం - 16 శతాబ్దం.

→ రచన - రాజశేఖర చరిత్ర.

→ గురువు - అఘోర శివాచార్యులు.

→ ఇందులోని నాయికా నాయకులు - కాంతిమతీ రాజశేఖరులు, చిలుక పాత్రను అద్భుతంగా సృష్టించినవారు - మాదయగారి మల్లన.

→ ప్రధాన రసములు - వీర, శృంగారం. రాజశేఖరునకే! [illegible]

→ వేద నాదాల ప్రసక్తి తెచ్చిన తొలి ప్రబంధం - రామాభ్యుదయం.

6. అయ్యలరాజు రామభద్రుడు.

① కాలం - 16వ శతాబ్దం, [illegible].

రచనలు :-

① రామాభ్యుదయము

② సకల కథాసార సంగ్రహము.

→ రామాభ్యుదయము 8 ఆశ్వాసాలు గలది.

→ అయ్యలరాజు రామభద్రుడు బాలకాండ మొదలు యుద్ధకాండ వరకు వర్ణించాడు.

→ వేద నాదాల ప్రసక్తి తెచ్చిన తొలి ప్రబంధం - రామాభ్యుదయం.

## 7. తెనాలి రామకృష్ణుడు :-

కాలము – 1495 – 1575, శ్రీకృష్ణదేవరాయలు,
తల్లిదండ్రులు – లక్కమాంబ, రామయ్య.
గురువు – పాలగుమ్మి విశ్వేశ్వరుడు.

**రచనలు :-**

1. పాండురంగ మాహాత్మ్యం
2. ఉద్భటారాధ్య చరిత్ర
3. ఘటికాచల మాహాత్మ్యం.

⇒ దీనికి మూలాలు – బసవపురాణం, బసవ పురాణంలోని సప్తమాశ్వాసంలోని ఉద్భటుని వృత్తాంతం కలదు.

→ బసవపురాణంలోని ఉద్భటుని గురువు – భట్టుడు.

## 8. రామరాజభూషణుడు :-

⇒ కాలం – 16 వ శతాబ్దం.

⇒ తల్లిదండ్రులు – సూరయామాత్యుడు

**బిరుదులు** :- ① సంగీత కళారహస్యనిధి.
② సంస్కృతాంధ్ర భాషా [illegible]
③ రామరాజ భూషణుడు.

**రచనలు** :- ① కావ్యాలంకార సంగ్రహం – [illegible].
② వసుచరిత్ర
③ హరిశ్చంద్ర నలోపాఖ్యానము.

⇒ [illegible] – 8 ..., సుకుమారి, కోలాహలుడు

...

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (బాలురు)

మణుగూరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ

( అనుసంధాన కాకతీయ విశ్వవిద్యాలయం-వరంగల్ )

విద్యా సంవత్సరం 2022

ప్రాజెక్ట్ అధ్యయన 02

# బద్దెన శతక సాహిత్య పరిచయం


కోర్స్ సమన్వయకర్త: టి.మోహస్

తెలుగు అధ్యాపకులు

తెలుగు శాఖ

# బద్దెన శతకం

* శ్రీ రాముని దయ చేతను
నారూఢిగ సకల జనులు నౌరా యనగాఁ
ధారాళమైన నీతులు
నోరూరగఁ జవులు బుట్ట నుడివెద సుమతీ!

* అక్కరకురాని చుట్టము,
మ్రొక్కిన వరమీని వేల్పు, మోహరమున దా
నెక్కిన బారని గుర్రము,
గ్రక్కున విడువంగవలయు గదరా సుమతీ!

* అడిగిన జీతం బియ్యని
మిడిమేలపు దొరను గొల్చి మిడుకుట కంటెన్
వడిగల యెద్దుల గట్టుక
మడి దున్నుక బ్రతుకవచ్చు మహిలో సుమతీ!

* కనకపు సింహాసనమున
శునకమునుఁ గూర్చుండ బెట్టి శుభలగ్నమునన్
దొనరగఁ బట్టముఁ గట్టిన
వెనుకటి గుణమేల మాను వినరా సుమతీ.

* అప్పిచ్చు వాడు, వైద్యుడు,
నెప్పుడు నెడతెగక బాఱు నేఱును, ద్విజుడున్
చొప్పడిన యూర నుండుము,
చొప్పడకున్నట్టి యూరు సొరకుము సుమతీ!

* అక్రొన్న కూడె యమృతము,
తాక్రొంకక నిచ్చువాడె దాత ధరిత్రిన్
సోకోర్చువాడె మనుజుడు,
తేక్రువగలవాడె వంశ తిలకుడు సుమతీ!

* ఇమ్ముగ జదువని నోరును
నమ్మాయని పిలిచి యన్నమడుగని నోరున్
తమ్ముల బిలువని నోరును
కుమ్మరి యను ద్రవ్వినట్టి గుంటర సుమతీ!

* ఉడుముండదె నూఱేండ్లునుఁ
బడియుండదె పేర్మిఁబాము పదినూఱేండ్లున్
మడువునఁ గొక్కెర యుండదె
కడునిలఁ బురుషార్థపరుఁడు గావలె సుమతీ!

* ఉత్తమ గుణములు నీచున
కెత్తెఱఁగున గలుగనేర్చు నెయ్యెడలన్ దా
నెత్తిచ్చి కఱఁగి పోసిన
నిత్తడి బంగారమగునె యిలలో సుమతీ!

* ఎప్పుడు సంపద గలిగిన
నప్పుడు బంధువులు వత్తురది యెట్లన్నన్
దెప్పలుగఁ జెఱువు నిండినఁ
గప్పలు పదివేలు చేరుగదరా సుమతీ!

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (బాలురు)

మణుగూరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ

( అనుసంధాన కాకతీయ విశ్వవిద్యాలయం-వరంగల్ )

విద్యా సంవత్సరం 2022 - 23

ప్రాజెక్ట్ అధ్యయన 02

# వేమన శతక సాహిత్య పరిచయం

కోర్స్ సమన్వయకర్త: సురేష్ అజ్మీర

తెలుగు అధ్యాపకులు

తెలుగు శాఖ

# వేమన శతకం

* వేరుపురుగుచేరి వృక్షంబుజెఱచును
చీడపురుగు జేరి చెట్టు జెఱచు
కుత్సితుండు చేరి గుణవంతు జెఱచురా
విశ్వదాభిరామ వినురవేమ!

* మేడిపండుచూడ మేలిమై యుండు
పొట్టవిప్పిచూడ బురుగులుండు
పిరికివాని మదిన బింకమీలాగురా
విశ్వదాభిరామ వినురవేమ!

* విద్యలేనివాడు విద్వాంసుచేరువ
నుండగానె పండితుండుగాదు
కొలనిహంసలకడ కొక్కెరలున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ!

* అల్పుడెపుడు పలుకు ఆడంబరముగాను
సజ్జనుండు పలుకు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా!
విశ్వదాభిరామ వినుర వేమ

* నిక్కమైన మంచి నీల మొకటి చాలు
తళుకు బెళుకు రాల తట్టెడేల
చదువ పద్య మరయ చాలదా యొకటి
విశ్వదాభిరామ వినుర వేమ

* పనస తొనలకన్న పంచదారలకన్న
జుంటితేనెకన్న జున్నుకన్న
చెరకురసముకన్న చెలుల మాటలే తీపి
విశ్వదాభిరామ వినుర వేమ

## వేమన శతకం

* అంతరంగమందు నపరాధములు చేసి
మంచివాని వలెను మనుషులున్న
నితరులెరుంగకున్న నీశ్వరుండెరుగడా?
విశ్వదాభిరామ వినురవేమ !

* నిక్కమైన మంచి నీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటు పద్య మిలను చాలదా యొక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ !

* తల్లి దండ్రి మీద దయలేని పుత్రుడు
పుట్టనేమి వాడు గిట్టనేమి?
పుట్టలోన చెదలు పుట్టదా గిట్టదా
విశ్వదాభిరామ వినురవేమ !

* వాడు కరికి తిట్టు వలదన్న మొరవెట్టు
ముందు మొగని గొట్టు ముసుగు బెట్టు
గడుసు రాలు మగని గండబెట్టుమిత్రరా
విశ్వదాభిరామ వినుర వేమ !

* గొంటెమూకలు విడిచి ఇల చెరకులెల్ల
వెంటబడంగ వారు వెల్లిపోరు
పంటచేలు విడిచి పరిగె యేరినయట్లు
విశ్వదాభిరామ వినురవేమ !

* అనగ ననగ రాగ మతిశయిల్లుచు నుండు
తినగ తినగ వేము తియ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినురవేమ !

* గంగిగోవు పాలు గరిటెడైనను చాలు
కడివెడైన నేమి ఖరము పాలు
భక్తి గల్గ కూడు పట్టెడైనను చాలు
విశ్వదాభిరామ వినురవేమ !

* మిరపగింజ చూడ మీద నల్లగనుండు
కొరికి చూడ లోన చురుకు మనును
సజ్జనులగువారి సార మిట్లుండురా !
విశ్వదాభిరామ వినురవేమ !

* భూమి నాది యన్న భూమి ఫక్కున నవ్వు
దానహీనుఁ జూచి ధనము నవ్వు
కదన భీతుఁ జూచి కాలుఁడు నవ్వురా
విశ్వదాభిరామ వినురవేమ !

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (బాలురు)

మణుగూరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ

( అనుసంధాన కాకతీయ విశ్వవిద్యాలయం-వరంగల్ )

విద్యా సంవత్సరం 20 -

ప్రాజెక్ట్ అధ్యయన 02

శివకవి యుగం

కోర్స్ సమన్వయకర్త:

తెలుగు అధ్యాపకులు

తెలుగు శాఖ

# శివకవి యుగం

## శివకవియుగ ప్రత్యేకతలు:-

⇒ కవిత్వమును మత ప్రచార సాధనంగా ఉపయోగించిన మొదటి ఉద్యమం.

⇒ ఈ యుగంలో ఉదాహరణలు, రగడలు, అష్టకాలు, శతకాలు వంటి నూతన ప్రక్రియలు ప్రారంభమైనాయి.

⇒ సాధారణ జీవిత గాథావ్యక్తులను, దళితులను, స్త్రీలను కావ్య వస్తువుగా ఉపయోగించిన మొదటి ఉద్యమం - శైవ కవితోద్యమం.

⇒ ఈ యుగంలోనే గురులింగజంగమ సంప్రదాయం మొదలైంది.

## నన్నెచోడుడు

కాలము :- 1125

తల్లిదండ్రులు :- శ్రీసతి, చోడబల్లి.

గురువు :- జంగమమల్లికార్జునుడు.

రచనలు :- కుమారసంభవం, కళావిలాసము

గోత్రం :- కాశ్యప గోత్రం

బిరుదులు :- టెంకణాదిత్య, కవిరాజశిఖామణి, ఒరయూరు పురాధీశ్వరుడు. వస్తుకవీశ్వరుడు. కవిరాజు, వివేకబృహస్పతి.

అంకితం :- గురువైన జంగమ మల్లికార్జునుకి (కుమార సంభవం)

ఆద్యుడిగా నన్నెచోడుడు:-

→ తెలుగులో 'ప్రబంధ' శబ్దాన్ని మొట్టమొదట వాడిన కవి ఇతడే.

→ అష్టాదశ వర్ణనలను మొట్టమొదట పేర్కొన్నవాడు ఇతడే.

→ గురువులకు కృతినిచ్చే సంప్రదాయానికి ఆద్యుడు. సత్కవి స్తుతి, కుకవి నింద చేసిన మొదటి కవి.

→ తెలుగులో జాను, వస్తు కవితలకు ఆద్యుడు.

జాను తెలుగు – వస్తుకవిత:-

→ జాను అనునది 'జానువు' అనే శబ్దమునకు రూపాంతరం. ఇది 'చతుర' శబ్దభవం.

→ జాను తెలుగు అనే మాటకు కన్నడ 'జాణ్ణుడి'కి ప్రతిరూపంగాను పదం. జాను అనే పదాన్ని 'ప్రసన్నము' అనే అర్థంలో కూడా వాడారు.

→ వస్తువు అనగా సామాన్యార్థం – ఇతివృత్తం.

→ వస్తు కవిత్వం అనగా సంస్కృత చంపూ లక్షణాన్ని అనుసరించి రూపొందించిన గద్య పద్యాత్మక కావ్యం.

కుమార సంభవం:-

→ నాయకుడు – శివుడు, నాయిక – పార్వతి.

→ ప్రధాన ఘట్టాలు

(1) కుమారస్వామి తారకుల యుద్ధ ఘట్టం

(2) దక్షాధ్వర ధ్వంసం

(3) పార్వతీ తపస్సు (4) రతీవిలాప ఘట్టం.

మార్గ, దేశి కవితలు:-

→ మార్గ, దేశి పదాలు వాడిన మొదటి కవి నన్నెచోడుడు.

→ సంస్కృత ఛందస్సు పద్ధతి మార్గము. దేశీయ పద్ధతి దేశి.

నన్నెచోడుని సూక్తులు:-

1. అలంకారిక కావ్యమున ఉల్లేఖించినట్లు
2. పలుకులు అల్ల మెరయక కుందేలు సాచినట్లు
3. నన్నెచోడుని సాహిత్యం కంటె ముందు వాడినవే అన్నది - మానవుల్లో రాయకవిప్రకటి.

రచనా విశేషాలు:-

→ అనుభవసారం: ఇది తెలుగులో శైవమున మొదటి రచన, ఇందులో "శివతత్వ" ఇతివృత్తాన్ని వాడాడు.

→ అనుభవసారంలో కంద వృత్త - పాదగ తీర్పులుంటాయి.

→ ఇది వీరశైవ ధర్మాలను తెలిపే గ్రంథం.

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (బాలురు)

మణుగూరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ

( అనుసంధాన కాకతీయ విశ్వవిద్యాలయం-వరంగల్ )

విద్యా సంవత్సరం 2022 - 23

ప్రాజెక్ట్ అధ్యయన 01

# సుమతి శతక సాహిత్య పరిచయం

కోర్స్ సమన్వయకర్త: పి.రమాదేవి

తెలుగు అధ్యాపకులు

తెలుగు శాఖ

# సుమతీ శతకం

* తలనుండు విషము ఫణికిని
వెలయంగా దోకనుండు వృశ్చికమునకున్
తలతోక యనక యుండును
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ!

* వినదగు నెవ్వరు చెప్పిన
వినినంతనె వేగపడక వివరింపదగున్
కని కల్ల నిజము తెలిసిన
మనుజుండ్లె పో నీతిపరుడు మహిలో సుమతీ!

* కూరిమిగల దినములలో
నేరము లెన్నడును గలుగ నేరవు మరి యా
కూరిమి విరసంబైనను
నేరములే తోచుచుండు నిక్కము సుమతీ!

* ఉపకారికి నుపకారము
విపరీతము గాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక సేయువాడు నేర్పరి సుమతీ!

* ఎప్పుటికెయ్యది ప్రస్తుత
మప్పుటికా మాటలాడి యన్నుల మనము
నొప్పింపక తానొప్పక
తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ!

* అడిగిన జీతం బియ్యని
మిడిమేళపు దొరసుగొల్చి మిడుకుటకంటెన్
పడిగల ఎద్దుల గట్టుక
మడి దున్నక బ్రతకవచ్చు మహిలో సుమతీ!

* శ్రీరాముని దయచేతను
నారుఢిగ సకల జనుల నౌరా వనగా
ధారళమైన నీతులు
నోరూరగ జవులు పుట్ట నుడివెద సుమతీ!

* తనకోపమె తన శత్రువు
తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ
తన సంతోషమె స్వర్గము
తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ!

* అక్కరకు రాని చుట్టము
మ్రొక్కిన వరమీని వేల్పు మోహరమున తా
నెక్కిన బారని గుఱ్ఱము
గ్రక్కున విడువంగ వలయు గదరా సుమతీ!

* వినదగు నెవ్వరు చెప్పిన
వినినంతనె వేగపడక వివరింపదగున్
కనికల్ల నిజము తెలిసిన
మనుజుడె పో, నీతిపరుడు మహిలో సుమతీ!

* కనకపు సింహాసనమున
శునకము గూర్చుండబెట్టి శుభలగ్నమునం
దొనరగ బట్టము గట్టిన
వెనుకటి గుణమేల మాను వినురా సుమతీ!

* చీమలు పెట్టిన పుట్టలు
పాముల కిరవైన యట్లు పామరుడు దగన్
హేమంబు గూడబెట్టిన
భూమీశుల పాలజేరు భువిలో సుమతీ!

* బలవంతుడు నాకేమని
పలువురితో నిగ్రహించి పలుకుట మేలా
బలవంతమ్మైన సర్పము
చలిచీమల చేత జిక్కి చావదే సుమతీ!

* లావుగల వాని కంటెను
భావింపగ నీతిపరుడు బలవంతుండౌ
గ్రావంబంత గజంబును
మావటివాడెక్కినట్లు మహిలో సుమతీ!

* నడువకు మీ తెరవొకకట
గుడువకు మీ శత్రునింట గూరిమి తోడన్
ముడువకు వేళ పతారిలు చెల్లవు
నుడువకు మీ యరుల మనసు నొవ్వగ సుమతీ!

* కులకాంత తోడ నెప్పుడు
గలహింపకు వట్టి తప్పు ఘటియింపకుమీ
కలకంఠ కంటి కన్నీ
రొలికిన సిరియింట నుండ నొల్లదు సుమతీ!

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (బాలురు)

మణుగూరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ

( అనుసంధాన కాకతీయ విశ్వవిద్యాలయం-వరంగల్ )

విద్యా సంవత్సరం 20 -

ప్రాజెక్ట్ అధ్యయన 02

# ఆదికవి నన్నయ సాహిత్యం

కోర్స్ సమన్వయకర్త: పి.రమాదేవి

తెలుగు అధ్యాపకులు

తెలుగు శాఖ

# ఆదికవి నన్నయ

కాలం :- 11 వ శతాబ్దము

తండ్రి :- భీమన భట్టు

ఆస్థానం :- రాజరాజ నరేంద్రుడు (1022-1061)

గోత్రం :- ముద్గల

ఇంటి పేరు :- నాందేవ

రచనలు :- లభ్యాలు

1. ఆంధ్ర మహాభారతం
2. ఆంధ్ర శబ్ద చింతామణి

అలభ్యాలు

1. ఇంద్ర విజయం
2. లక్షణ సారము.

రచించిన శాసనాలు :- 1. నందంపూడి (సంస్కృతం) శాసనం

2. మండగాసనం.

బిరుదులు :- ఆదికవి (అర్వాచీన కాలంలో వచ్చిన బిరుదు)

వాగనుశాసనుడు / శబ్దశాసనుడు.

శైలి :- అక్షర రమ్యత, ఉభయ వాక్ప్రౌఢి, ప్రసన్నశైలి.

సహాధ్యాయి :- నారాయణభట్టు (భారత రచనలో సహాయం చేశాడు)

## నన్నయ - రాజరాజు

రాజరాజు

తండ్రి :- విమలాదిత్యుడు

తల్లి :- కుందవాంబ

భార్య :- అమ్మంగదేవి

మామ :- గంగైకొండ రాజేంద్రచోళుడు

కాలము :- [1022 - 1061]

రాజధాని :- మొదట బెజవాడ తర్వాత రాజమండ్రి

వంశం :- తూర్పు చాళుక్యులు.

→ మహాభారత బద్ధ నిరూపితార్థ మేర్పడు తెనుగున రచియింపు మధిక ధీయుక్తిమయున్ అని రాజ రాజు నన్నయను కోరాడు.

→ నా వంశం యొక్క చరిత వినాలని ఉంది. కాబట్టి మహాభారతం రాయమని కోరాడు.

→ విద్వజ్జనులు అనుగ్రహంబు జేసి నా నేర్పు విధంబున యశోభవముగ రచించెదన్' నన్నయ ప్రకటించాడు.

## నన్నయ - నారాయణ భట్టు

→ త్రైలోక్య మల్లదేవర ఆస్థాన పండితుడెవరు?
 - నారాయణభట్టు.

→ నన్నయకు సహాధ్యాయుడెవరు? నారాయణభట్టు.

→ రాజరాజు నందంపూడి అగ్రహారంను క్రీ.శ. 1053లో నారాయణభట్టుకు దానం చేసెను.

→ నారాయణభట్టు బిరుదులు - కవిరాజశేఖర, కవిభరజాంకుశ, సరస్వతి కర్ణావతంసుడు, అష్ట భాషావధాన చక్రవర్తి.

→ నందంపూడి దాన శాసనాన్ని రచించినది - నన్నయ.

→ పాండవ విజయానికి భారత ఘోర రణమునందు నారాయణుని వలె భారత రచనలో నన్నయకు నారాయణభట్టు సహాయం చేశాడు.

## రచనలు, వివరాలు :-

### భారతం :-

→ సంస్కృత భారత నామాంతరాలు.

1. జయం
2. జయసంహిత
3. పంచమ వేదము

→ సంస్కృత మహాభారతం నూరు పర్వాలు నాస్త్రీక.

→ ఆంధ్రమహాభారతం 18 పర్వాల కావ్యేతిహాసం.

→ నన్నయ భారత అనువాదం – స్వేచ్ఛానువాదం.

→ భారతాన్ని ఎవరు ఎలా భావించారో చెప్పారు.

ధర్మ తత్వజ్ఞులు – ధర్మశాస్త్రం
ఆధ్యాత్మ విదులు – వేదాంతం
నీతి విచక్షణులు – నీతిశాస్త్రం
కవివృషభులు – మహాకావ్యం
లాక్షణికులు – సర్వలక్షణ సంగ్రహం.
ఇతిహాసికులు – ఇతిహాసం.

## నన్నయ, సమకాలికులు :-

→ నాతేను శైవ మిత్రుడు.

→ సారసంగ్రహ గణితమునకు మూలం – సంస్కృత మహావీరాచార్యుల సారసంగ్రహ గణితం.

→ మల్లనకు రాజరాజనరేంద్రుడు (క్రీ.శ 1022 - 63 లో "నవఖండవాడ" అను అగ్రహారమును దానమిచ్చినట్లు వీరేశలింగం పంతులుగారు తన ఆంధ్రకవుల చరిత్రలో పేర్కొన్నారు.

⇒ సౌరసంగ్రహ గణితము వంటి విద్యార్థులకు బాగా పనికి వస్తుంది.

మల్లియ రేచన: క్రీ.శ 1130.

⇒ వైశ్యుడు, జైనమతస్థుడు.

⇒ రచన: కవిజనాశ్రయము మరొక పేరు- భీమన ఛందం (ఛందోగ్రంథం)

⇒ గురువు: వాదీంద్ర చూడామణి

⇒ బిరుదులు: కవి జనాశ్రయుడు - "కవిజనాశ్రయము"

వేములవాడ భీమకవి:-

⇒ మొట్టమొదటి తెలుగు చాటువు.

⇒ ఘనుడను వేములవాడ భీమన భంగ నుద్దండ లీల నొక్కొక్కని మాడ్కి - అని శ్రీనాథుడు భీమకవిని గురించి తన కాశీఖండం అవతారికలో పేర్కొన్నాడు.

⇒ భీమన కాలం 11వ శతాబ్దం - నన్నయ సమకాలికుడు.